**MARKING SCHEME**
**TELUGU, 107. CLASS-XII**

| | | |
|---|---|---|
| సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ | | |
| తెలుగు 12 వ తరగతి -107 | | |
| మార్కింగ్ స్కీమ్ 2023 మార్చ్ | | |
| మూల్యాంకన సూచనలు : | | |
| 1. | ఎనిమిది అక్షర దోషాలకు 1/2 మార్కు వంతున మార్కులు తగ్గించాలి. చక్కని విషయాన్ని వివరించినచో అక్షర దోషాలు ఉన్న 50%కి మించి మార్కులు తగ్గించరాదు. | |
| 2. | చక్కటి వాక్య నిర్మాణంతో అర్ధవంతంగా, దోషరహితంగా రాసిన జవాబులకు పూర్తి మార్కులు ఇవ్వవచ్చు. | |
| 3. | ఒకే అక్షర దోషం పునరావృతమైన దానిని ఒకే దోషంగానే పరిగణించాలి. | |
| 4. | ఒక సమాధానం రెండుసార్లు రాసిన, అడిగిన ప్రశ్నల కంటే అధికంగా రాసిన అన్నింటినీ మూల్యాంకనం చేసి అధిక మార్కులు వచ్చిన సమాధానములనే పరిగణనలోకి తీసుకోవలెను. | |
| 5. | మూల్యాంకనం విద్యార్థులను ప్రోత్సహించే విధంగా సాగాలి. అయితే విద్యా ప్రమాణాలను కాపాడటం కూడా మూల్యాంకన కర్తల విధి అని గ్రహించాలి. | |
| 6. | అనేకసార్లు ఆంగ్లభాషా పదాలు వాడినచో 1/2మార్కు తగ్గించవలెను. | |
| | **పార్టు-ఎ(PART-A)** | |
| 1. | క్రింది గద్యాంశాలను చదివి , ఏదైనా ఒకటి ఎన్నుకొని అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు రాయండి. | 6x1=6 |
| • ప్రతి సరియైన సమాధానమునకు ఒక మార్కు చొప్పున ఇవ్వవలెను. | | |

| | అ. | ఆ. |
|---|---|---|
| 1. | (b)హాస్యఅధిక్షేపంతో | (b) శబ్దరత్నాకరం |
| 2. | (c) గురజాడ | (b) కళ్ళతో ప్రత్యక్షంగా చూడనిది |
| 3. | (b) కుటుంబరావు | (a)కోరాడ రామచంద్ర శాస్త్రి |
| 4. | (b) 5 | (c) రజక లక్ష్మి |
| 5. | (c) వ్యాసం | (a) ఆరుద్ర |
| 6. | (d) పేరాలు | (b) అనార్కలి |

| | | |
|---|---|---|
| 2. | క్రింది గద్యాంశాలను చదివి, ఏదైనా ఒకటి ఎన్నుకొని అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు రాయండి. | 6x1=6 |
| • ప్రతి సరైన సమాధానానికి ఒక మార్కు చొప్పున ఇవ్వవలెను. | | |


ZOLLEGE.in

| | | |
|---|---|---|
| | అ. | ఆ. |
| 1. | (b) నాగరికత | (d) పాశుపతశైవం |
| 2. | (d) భారతీయ సంస్కృతి | (b) గోళకీ మఠం |
| 3. | (c) మానవుడు | (c) ప్రతాపరుద్రీయం |
| 4. | (d) అన్ని | (a) వాస్తు శిల్పం |
| 5. | (a) ఒక సంస్కృతి | (c) మహా తటాకాలు నిర్మించడం |
| 6. | (b) సంస్కృతి | (d) అన్నీ |

**పార్ట్ బి(PART-B)**

| | | |
|---|---|---|
| 3. | క్రింది వానిలో ఏవైనా ఆరు ప్రశ్నలకు సమాధానాలు రాయండి. | 6x1=6 |
| | • ఏ ఆరు ప్రశ్నలకు సమాధానాలు రాసిన మూల్యాంకనం చేయవలెను. ఏడు ప్రశ్నలకు సమాధానములు రాసిన ఆరు సమాధానములను మాత్రమే పరిగణన లోకి తీసుకోవాలి. | |
| | i. (c) చంపకమాల | |
| | ii. (a)కుం | |
| | iii. (d) మ స జ స త త గ | |
| | iv. (d) తేటగీతి | |
| | v. (a) ప్రతి పద్య పాదంలో రెండవ అక్షరం | |
| | vi. (d) అన్నీ | |
| | vii. (b) నల, నగ, సల, భ, ర, త | |
| 4. | క్రింది వాటిలో ఏవైనా ఆరు ప్రశ్నలకు సమాధానాలు రాయండి. | 6x1=6 |
| | • ఏ ఆరు ప్రశ్నలకు సమాధానాలు రాసిన మూల్యాంకనం చేయవలెను. ఏడు ప్రశ్నలకు సమాధానాలు రాసిన ఆరు ప్రశ్నల సమాధానాలను మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలి. | |
| | i. (c) లా | |
| | ii. (d) అతిశయోక్తి అలంకారం | |
| | iii. (c) శ్లేషాలంకారము | |
| | iv. (b) సామాన్య వాక్యాన్ని విశేష వాక్యంతో సమర్థించి చెప్పడం | |
| | v. (a) రూపకాలంకారము | |
| | vi. (d) అన్నీ | |
| | vii. (a) వర్ణ్యం | |



ZOLLEGE.in

| | | |
|---|---|---|
| 5. | ఈ క్రింది ఆంగ్ల గద్యాంశాన్ని తెలుగులోకి అనువదించండి. | 1x5=5 |
| | • మక్కీకి మక్కీ అనువాదం కాకుండా చక్కగా, అర్థవంతంగా, అక్షర దోషాలు లేకుండా వివరిస్తే పూర్తి మార్కులు ఇవ్వవలెను. | |
| | ప్రేమ సాధనకు సంరక్షణ, బాధ్యత మరియు గౌరవాన్ని పెంపొందించుకోవడం అనే మూడు సంబంధిత వైఖరి విలువలు అవసరం. సంరక్షణ అంటే తల్లికి తన బిడ్డ పట్ల ఉన్న ప్రేమ వలె మనం ప్రేమించే వారి శ్రేయస్సు పట్ల చురుకైన శ్రద్ధ, ఆమె ఎప్పుడూ జాగరూ కతతో ఉంటుంది. మరియు పిల్లలకు వచ్చే ఏదైనా హానిని నివారించడానికి సాధ్యమైన అన్ని చర్యలను తీసుకుంటుంది. బాధ్యతాయుత భావం ప్రియమైన వారి ఆసక్తిని చూసుకునే బాధ్యతను అంగీకరించడం మరియు వారి అవసరాలకు ప్రతిస్పందించడాన్ని సూచిస్తుంది. ఈ అవసరాలు భౌతికంగా, భావోద్వేగంగా, మానసికంగా లేదా ఆధ్యాత్మికంగా ఉండవచ్చు. అతని లేదా ఆమె తన సొంత దాని ప్రకారం ఎదగడానికి సహాయం చేయడానికి మేము సంతోషంగా ఉన్నాము. | |
| | **పార్ట్ సి(PART-C)** | |
| 6. | ఈ క్రింది వాటిలో ఏదైనా ఒకదానిని గూర్చి 200 పదాల్లో వ్యాసం రాయండి. | 1x6=6 |
| | **మార్కుల విభజన:** | |

| | |
|---|---|
| ఉపోద్ఘాతము, వ్యాసం ఎత్తుగడలో చూపిన ప్రతిభకు | 1మార్కు |
| విషయ విశ్లేషణలో భాగముగా విషయ ప్రాధాన్యత, పరిజ్ఞానం, విషయ పరిశీలన మీద దృష్టి పెట్టినచో | 3 మార్కులు |
| జాతీయాలు, సామెతలు, సూక్తులు అవసరాన్ని బట్టి ఉపయోగించిన | 1 మార్కు |
| ప్రతిభతో కూడిన ముగింపు ఇచ్చినచో | 1మార్కు |



ZOLLEGE.in

| | | | |
|---|---|---|---|
| | i. నిరుద్యోగ సమస్య నివారణా చర్యలు<br>• ఉద్యోగం అనగా ప్రయత్నం. ఉద్యోగం లేకపోవడమే నిరుద్యోగం.<br>• దేశ కాల పరిస్థితులను బట్టి, ప్రత్యేక వృత్తులను బట్టి ,ఈ నిరుద్యోగ సమస్య ఏర్పడుతూ ఉంటుంది. గ్రామాల్లో నిరుద్యోగం ఏర్పడినప్పుడు పట్టణాల్లో, పట్టణాల్లో నిరుద్యోగం ఏర్పడినప్పుడు గ్రామాల్లో పనులను కల్పించి నిరుద్యోగ సమస్యను కొంతవరకు పరిష్కరించవచ్చు.<br>• కొన్ని సంస్థల యజమానులు తమ అభిరుచులకు అనుగుణంగా నిర్వహణ పద్ధతులను మార్చినప్పుడు కూడా నిరుద్యోగ సమస్య ఉత్పన్నమవుతుంది.<br>• పేద, ధనిక తారతమ్యం లేక, తమ కులవృత్తుల పట్ల గౌరవం లేక, ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రాకులాడటం నిరుద్యోగ సమస్యకు ఒక కారణం.<br>• మనదేశంలో ఈ సమస్య తీవ్ర రూపం దాల్చి ఉంది. ప్రభుత్వం తగిన శ్రద్ధ తీసుకొని ఈ నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపకపోతే యువతలో నిరాశా, నిస్పృహలు ప్రబలి, అంతరంగిక యుద్ధాలు జరిగే ప్రమాదం ఉంది.<br>• ప్రభుత్వం మన విద్యా వ్యవస్థను పూర్తిగా మార్చి స్వయం ఉపాధికి అవసరమైన విద్యలను ప్రవేశపెట్టాలి.<br>• పై విధంగా నిరుద్యోగ సమస్య తీవ్రతను తగ్గించడానికి ప్రభుత్వాలు తమ వంతు కృషి చేస్తున్నాయి. దానికి ప్రజల సహకారం కూడా లభిస్తే ప్రభుత్వం ఈ సమస్యను చాలా తేలికగా పరిష్కరించి దేశ శ్రేయస్సుకే కృషి చేయగలదు. | |
| | ii. మాతృభాషలో విద్యాబోధన ప్రయోజ నాలు<br>• చిన్నప్పటి నుంచే అలవాటైన భాషే తల్లి భాష. మాతృభాష ఉగ్గుపాలతో తల్లిదండ్రులు నేర్పిన భాషలో విద్యను నేర్పడమే మాతృభాషలో విద్యాబోధన.<br>• తల్లి భాషలో అర్థం చేసుకోవడం సులభం. సమాధానం సొంతమాటల్లో చెప్పడం తేలిక.<br>• ప్రాంతీయ భాషల్లో విద్య నేర్చుకున్న వారు మంచి ఉద్యోగం పొందడం కష్టమని, కొందరు తల్లిదండ్రులు ఆంగ్ల భాషలో విద్యాబోధన వైపు మొగ్గుచూపుతున్నారు.<br>• మాతృభాషలో బోధన జరిగినా విద్యార్థి ఆంగ్ల భాషను కూడా శ్రద్ధగా అభ్యసించవచ్చు.<br>• మాతృభాషలో విద్యాబోధన అంటే తల్లిపాలతో శిశు పోషణ అని మర్చిపోకుండా ఆచరించాలి. | |

ZOLLEGE.in



ZOLLEGE.in

| | | |
|---|---|---|
| | iii. వాతావరణ కాలుష్యం<br>• పర్యావరణం అనగా  పరిసరాల వాతావరణం. నింగి, నేల, నీరు, గాలి, అగ్ని ఈ పంచభూతములు వలననే అందరూ బతికేది.<br>• ఆధునికత పేరుతో నేడు సహజంగా ఉండాల్సిన పర్యావరణం మారిపోతుంది.<br>**జల కాలుష్యం**: మంచినీటిలో వ్యర్థజలం కలిసి తాగే నీరు  కలుషితం మవుతుంది.<br>**ధ్వని కాలుష్యం**: కర్మాగారాలు, వాహనాలు, యంత్రాలు మొదలగు వాని వల్ల వచ్చే **ధ్వ**నులతో వచ్చే కాలుష్యం వల్ల  అనేక బాధలు వస్తున్నాయి.<br>**వాయు కాలుష్యం**: ఫ్యాక్టరీలు, మోటార్ వాహనాల నుండి వచ్చే పొగ గాలిలో కలసి కాలుష్యానికి దారి తీస్తున్నాయి.<br>**భూమి కాలుష్యం**: ఎక్కువ పంటలు పండించడానికి వాడే రసాయనాలు, కర్మాగారాల నుండి వెలబడే వ్యర్థజలం, రసాయనాలు నేలను విషతుల్యంగా మారు స్తున్నాయి.<br>• పర్యావరణాన్ని రక్షించుకోవడం అంటే మనలను మనం రక్షించుకోవడమే. | |
| | iv. అవినీతి నిర్మూలన :<br>మనిషి జవితాన్ని నీతి, నిజాయితీలలో గడపాలి. ఆ విధంగా గడపకపోతే మనిషి తన వ్యక్తిత్వాన్ని, గౌరవాన్ని కోల్పోయిన వాడు అవుతాడు.<br>సంస్కారం లేని విద్య చుక్కానీ లేని నావ వంటిది. తెగిన గాలిపటం వంటిది.<br>డబ్బు సంపాదించడానికి నేడు సమాజంలో ఎంతోమంది అవినీతికి ఏమాత్రం వెనుకాడడం లేదు.<br>కొందరు రాజకీయ నాయకులు, చిన్న, పెద్ద, ప్రభుత్వ ఉద్యోగులు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారు.<br>ఈ అవినీతిని అరికట్టడానికి విద్యార్థులు, యువతులు, యువకులు, కవులు నడుము బిగించాలి.<br>ముఖ్యంగా పత్రికల పాత్ర ప్రధానమైనది. | |
| | **పార్ట్ డి (PART-D)** | |
| 7. | ఈ క్రింది వానిలో ఒక దానికి అర్థ సందర్భాన్ని వివరించండి. | 1x4=4 |
| | **మార్కుల విభజన:** | |

| | |
|---|---|
| కవి/ రచయిత పరిచయం పాఠం పేరు రాస్తే | 1మార్కు |
| సందర్భం :ఎవరు ఎవరితో అన్నారు. సరైన సందర్భం రాస్తే | 2 మార్కులు |
| భావం :ఇచ్చిన వాక్యానికి సరైన భావార్థం రాస్తే | 1మార్కు |



ZOLLEGE.in

| | | |
|---|---|---|
| | i. గాడిద నీవునున్ కవివి కాదు కదా<br>కవి పరిచయం: చాటువులు, డాక్టర్ సి.నారాయణ రెడ్డి<br>సందర్భం: కవులే కవుల్ని ఈసడిస్తున్నారని శ్రీనాధుడు చెప్పిన పద్యం గురించి చెప్పిన సందర్భం.<br>భావం: గాడిద నీవు కూడా కవివి కాదు కదా అని భావం. | |
| | ii. ప్రజల మీదనే కురిపించాడు గుండ్ల వర్షం<br>కవి పరిచయం: జాతీయోద్యమ కవిత్వం, త్రిపురనేని మధుసూదనరావు<br>సందర్భం: జలియన్ వాలాబాగ్లో సామూహిక హత్య జరిపిన డయ్యరును ఇంగ్లీష్ వాళ్ళు అభినందించినప్పుడు చిల్లరిగె శ్రీనివాసరావు గారు చెప్పిన సందర్భంలోనిది.<br>భావం: ప్రజల మీదనే విపరీతమైన గుండ్లతో వర్షం కురిపించాడని దీని భావం. | |
| 8. | ఈ క్రింది వాటిలో రెండు ప్రశ్నలకు సమాధానాలు రా యండి. | 2x5=10 |
| | **మార్కుల విభజన:**<br>విషయ వివరణకు — 3 మార్కులు<br>శైలి — 1మార్కు<br>భాషా నైపుణ్యాలు — 1మార్కు | |
| | • అక్షర దోషాలు లేకుండా పూర్తి వివరణతో సమాధానం రాసిన పూర్తి మార్కులు ఇవ్వవలెను. | |
| | i. పూర్వపు తెలుగు వారి ఆటలను గురించి రాయండి?<br>తెలుగువారికి ప్రసిద్ధమైన జాతీయ క్రీడలు తక్కువ. మన ప్రబంధాలలో బాల బాలికలు ఆడే ఆటలు అనేకం.<br>• పూర్వం ఏడు లేక ఎనిమిది సంవత్సరాలు వచ్చేవరకు మనదేశంలో బాలబాలికలు ఇద్దరూ కలిసి ఆడుకునేవారు.<br>• అయ్యల రాజు నారాయణా మాత్యుడు తన 'హంస విశంతి' కావ్యం లో పూర్వం వారి ఆటలను గూర్చి ఒక జాబితానే ఇచ్చాడు.<br>• కొన్ని ఆటల పేర్లు:అచ్చనగుండ్లు, కోతి కొమ్మచ్చి, కుందికట్టు, కంబాల ఆట, పుట్ట చెండ్లు, దాగుడుమూతలు మొదలైనవి.<br>• చదరంగము : ఈ ఆట నిజంగా జాతీయ క్రీడ అని చెప్పుకోదగినది. కృష్ణదేవరాయలకు చదరంగం ఆట అంటే చాలా ఇష్టం. కృష్ణదేవరాయల వారు కొప్పోలు కరణము బొడ్డు చర్ల తిమ్మన్నతో ఎక్కువగా ఈ ఆట ఆడేవారు. | |


ZOLLEGE.in

| | | |
|---|---|---|
| | ii. వేమన పద్యాలలోని హాస్యాన్ని వివరించండి?<br>• వేమన హాస్యము, ఆయన కవిత్వానికి మెరుగు పెట్టి దానిని మంచి బలముగల దానిని చేసింది.<br>• వేమన స్వతంత్ర బుద్ధి గలవాడు కాబట్టి తన పని తాను మరిచిపోయి స్వచ్ఛమైన హాస్యంతో తృప్తి కలిగించుకున్నాడు. క్షీరసముద్రంలో నిద్రించేవాడు గొల్లల ఇండ్లల్లో పాలు దొంగలించి త్రాగడం ఎందుకు అని వేమన ప్రశ్నించాడు.<br>• లోభివాడిని అడగడం వల్ల ఫలితం ఉండదు. అది గొడ్డుటావును పితకడం వంటిది.<br>• గొడ్డుటావును పితకడానికి తీసుకువెడితే అది పండ్లు రాలగొడుతుంది. కాని పాలనియ్యదు. అని వేమన చెప్పారు.<br>• ఈ విధంగా వేమన కవితాధారలో చక్కని హాస్యము ఉంది. | |
| | iii. తెలుగులో వచ్చిన జాతీయోద్యమ కవిత్వాన్ని వివరించండి? | |
| | • బిపిన్ చంద్రపాల్ వందేమాతర ఉద్యమ ప్రచారానికి ఆంధ్రకు వచ్చినప్పుడు చిలకమర్తి లక్ష్మీనరసింహం గారు భరతఖండాన్ని పాడి ఆవుతో పోలిస్తూ చక్కని పద్యం చెప్పారు.<br>• వందేమాతర ఉద్యమంలో జరిగిన స్వదేశీ ఉద్యమం యొక్క ప్రేరణతో భానుమూర్తి గారు దేశంలో వాడుకునే వస్తువులు అన్నీ విదేశాల నుండి దిగుమతి కావడాన్ని ఆక్షేపిస్తూ పద్యం చెప్పారు.<br>• గరిమెళ్ళవారు వందేమాతరం ఉద్యమం దశలో భారతమాత భావాన్నీ, స్వరాజ్య నినాదాన్ని పాటగా రాశారు.<br>• చంపారణ్ సత్యాగ్రహం, రౌలత్ సత్యాగ్రహం, ఖిలాఫత్ ఉద్యమం, జలియన్వాలాబాగ్ హత్యాకాండ, చౌరీ చోరీ హింస కాండ వంటి వాటిపై కవులు కవిత్వం రాశారు.<br>• రాట్నం మీదా, విదేశీ వస్తు బహిష్కరణ మీదా మద్యపాన నిషేధం మీదా, ఎంతో మంది కవులు పద్యాలు రాశారు.<br>• స్త్రీలను అవమానించడం, విద్యార్థుల్ని కొరడాలతో కొట్టించడం, పొట్టపై పాకించడం వంటి ఆంగ్లేయుల దుశ్చర్యలను ఖండిస్తూ కవులు కవితలు రాశారు.<br>• | |
| 9. | క్రింది వాటిలో ఒక పద్యానికి ప్రతిపదార్థ తాత్పర్యాలను రాయండి? | 1x6=6 |
| | **మార్కుల విభజన:**<br>ప్రతిపదార్థం రాస్తే — 4 మార్కులు<br>పద్యానికి తగిన తాత్పర్యం రాస్తే — 2 మార్కులు | |
| | • అక్షర దోషాలు లేని సమాధానానికి పూర్తి మార్కులు ఇవ్వవలెను. | |
| | i. విపరీత ప్రతిభాష లేమిటికి నుర్వీనాథ! యీపుత్రగా<br>త్ర పరష్వంగ సుఖంబు సేకొనుము ముక్తాహార కర్పూరసాం<br>ద్ర పరాగ ప్రసరంబు జందనము జంద్ర జ్యోత్స్నయుం బుత్రగా | |



ZOLLEGE.in

త్ర పరిష్వంగమునట్లు జీవులకు హృ ద్యంబే కడున్ శీతమే?

**ప్రతి పదార్థం:**

ఉర్వీనాథ=భూమికి భర్త వైన ఓ రాజా

విపరీత పరిభాషలు=విరుద్ధములైన మారు మాటలు

ఏమిటికిన్=ఎందుకు? (అటువంటి మాటలు చెప్పవద్దు అని భావము)

ఈ పుత్ర=ఈ కుమారుని యొక్క

గాత్ర=శరీరాన్ని

పరిష్వంగ=కౌగిలించుకోవడం వల్ల కలిగే

సుఖంబు=హాయిని

చేకొనుము=స్వీకరింపుము

ముక్తాహార కర్పూర సాంద్ర పరాగ ప్రసారంబు న్

ముక్తాహార=ముత్యాల హారము

కర్పూర; పరాగ=పచ్చ కర్పూరపు; దట్టమైన పొడి యొక్క

ప్రసరంబున్=పూతయునూ (పచ్చ కర్పూరపు పైపూతయు అని భావం)

చందనమున్=మంచి గంధమునూ

చంద్రజ్యోత్స్న యున్ =వెన్నెలయునూ

జీవులకున్=ప్రాణులకు

హృద్యంబె హృద్యంబు+ఏ=మనసునకు ఆహ్లాదాన్ని

కలిగిస్తుందా

(ఉండదని భావం)

**తాత్పర్యం:**

ఓ రాజా! విరుద్ధాలైన మారు మాటలు ఎందుకు? ఈ పుత్రుడిని కౌగిలించుకొని ఇతడి కౌగిలింత వల్ల కలిగే సుఖాన్ని అనుభవించు. ముత్యాల హారాలు పచ్చ కర్పూరపు దట్టమైన పొడి యొక్క పూతయు, మంచి

గంధమూ వెన్నెలయూ ప్రాణులకు పుత్రుని కౌగిలి వలె మనస్సుకు సుఖాన్ని, మంచి చల్లదనాన్ని కలిగించలేవు.

ii. రాముని డాగురించి, నిను రావణుడెత్తుకవచ్చు వేళ, నీ

హేమవిభూషణావళుల నేర్పడ ఋశ్య మహాద్రి పైచినన్

మే మవి తీసి దాచితిమి మీ పతియచ్చటి కేగుదేరగా

దామరసాప్త నందనుండు తానవి సూపిన జూచి మెచ్చుచున్

ప్రతి పదార్థం:

రావణుడు=రావణాసురుడు

రామునిన్=శ్రీరాముని

డాగురించి=మోసగించి


ZOLLEGE.in

నినున్=నిన్ను (అనగా సీత వైన నిన్ను)
ఎత్తుక వచ్చు వేళన్=[దొంగిలించి] తీసుకొని వచ్చే సమయంలో
నీ హేమ విభూషణా వళులన్
నీ=నీ యొక్క
హేమ=బంగారపు
విభూషణ+ ఆవళులన్=ఆభరణముల సమూహమును
ఏర్పడన్=స్పష్టముగా [కనబడేటట్లు]
ఋష్య మహాద్రిన్=ఋశ్యమూకము అనే గొప్ప పర్వతంపై
వైచినన్=గిరాటు వేయగా (విసిరివేయగా)
మేము=మేము (అనగా వానరులము అయిన మేము
తీసి దాచితిమి) అవి=వాటిని (తీసి దాచాము)
మీ పతి=మీ భర్త శ్రీరాముడు
అచ్చటికిన్=ఆ ఋశ్య మూక పర్వతం వద్దకు
ఎగుదేరగా=రాగా
తామర సాప్త నందనుడు (తామరస+ ఆప్త నందనుడు)
తామరస+ఆప్త=తామర పద్మాలకు హితుడైన సూర్యుని యొక్క
నందనుడు=కుమారుడైన సుగ్రీవుడు
తాను=తాను
అవి+చూపినన్=నీవు పారవేసిన నగలను చూపించగా
చూచి=[వాటిని రాముడు] చూసి
మెచ్చునన్=మెచ్చుకుంటూ
తాత్పర్యము:
రాముని మోసగించి, రావణుడు నిన్ను ఎత్తుకొని తీసుకొచ్చే సమయంలో నీ బంగారు నగలను నీవు ఋశ్య మహా పర్వతంపై గిరాటు వేశావు. అప్పుడు మేము వాటిని తీసి దాచాము. నీ భర్త రాముడు ఆ పర్వతము వద్దకు రాగా సూర్యపుత్రుడైన మా ప్రభువు సుగ్రీవుడు ఆ నగలను రామునికి చూపించాడు. వాటిని చూసి రాముడు మెచ్చుకుంటూ....

| | | |
|---|---|---|
| 10. | కింది వాటిలో ఒకదానికి అర్థసందర్భం రాయండి. | 1x4=4 |

**మార్కుల విభజన:**

| | |
|---|---|
| రచయిత పరిచయం: పాఠం పేరు రాస్తే | 1మార్కు |
| సందర్భం: ఎవరు ఎవరితో అన్నారు. సరైన సందర్భం రాస్తే | 2మార్కులు |
| భావం: ఇచ్చిన వాక్యానికి సరైన భావార్థం రాస్తే | 1 మార్కు |


ZOLLEGE.in

| | | |
|---|---|---|
| | i. అమ్మతనం ముందు అమ్మకం తనం ఓడిపోతుంది.<br>• కవి పరిచయం : అద్దేపల్లి రామమోహనరావు, ఈ దారి ఎక్కడికి పోతుంది.<br>• సందర్భం - మనదేశంలో అన్నింటి మీదా, పాశ్చాత్య దేశాల ప్రభావం పడుతుంది. ప్రపంచీకరణ విష బీజ ప్రభావాలు దారుణంగా ఉంటాయి. అమ్మతనం ముందు, అమ్మకంతనంపై ఆధారపడిన ప్రపంచీకరణ పాశ్చాత్య ప్రభావమూ అంతరిస్తాయని, అద్దేపల్లి వారు తెలిపిన సందర్భంలోనిది.<br>**భావం** :- మాతృదేశ సంస్కృతియందు, పాశ్చాత్య సంస్కృతి నిలబడలేదని భావము. | |
| | ii. రాక్షస పీడన నెదిరించాలె.<br>• కవిపరిచయం :- కలేకూరి ప్రసాద్, కర్మభూమిలో పూసిన ఓ పువ్వా. సందర్భము : ప్రకాశం జిల్లా టంగుటూరులో ఇందిర అనే కొత్త<br>• పెళ్ళికూతురు వరకట్న హత్యకు గురి అయ్యింది. కలేకూరి ప్రసాద్ తన తోడి అక్కలనూ, చెల్లెళ్ళనూ ఉద్దేశించి చెప్పిన సందర్భంలోని వాక్యమిది.<br>**భావం** :- రాక్షసులవలె పీడించే బాధను ఎదిరించాలి. | |
| 11. | కింది వాటిలో ఒక ప్రశ్నకు సమాధానం రాయండి. | 1x5=5 |
| | **మార్కుల విభజన:**<br>విషయ వివరణకు — 3 మార్కులు<br>శైలి — 1 మార్కు<br>భాషానైపుణ్యము — 1 మార్కు | |
| | ❖ అక్షర దోషాలు లేకుండా వివరణలో సమాధానము రాసిన పూర్తి మార్కులు ఇవ్వవలెను. | |
| | i. సీతాదేవి తన సందేశాన్ని హనుమతో ఏమని వివరించింది?<br>• సీతాదేవి హనుమంతుని భూమండలంలో బ్రహ్మ కల్పముల కాలము వర్ధిల్లుమని దీవించి, తన సందేశాన్ని ఇలా చెప్పింది.<br>సీత సందేశము :<br>• ఓ వాయుపుత్రా! పుణ్యాత్మ నామనస్సులో ఎప్పుడూ శ్రీరాముని పాదములే విడువకుండా ఉంటాయి. అని రామునికి చెప్పు.<br>• సీత తపస్సు - రాముని ప్రత్యక్షం కమ్మని ప్రార్ధన :రాముడిని నాకు ప్రత్యక్షము కమ్మని దయతో నీవు చెప్పు<br>• లక్ష్మణునికి సీత సందేశము: ఓ మహాసాహసం గల హనుమా! లక్ష్మణుడు, రాముడిని తన తండ్రిలాగా, నన్ను తల్లిలాగా సేవించే గుణశాలి. లక్ష్మణుడు నీతిమంతుడు.<br>• రాముని దగ్గరకు తీసుకు వెడతానన్న హనుమకు సీత చెప్పిన సందేశము - నీవు రాముడికి ఈ విషయాలు అన్నీ చెప్పి, తొందరగా లంకకు ఆయనను తీసుకు రమ్ము" అని, తన సందేశాన్ని వివరించింది. | |


ZOLLEGE.in

| | | |
|---|---|---|
| | ii. కర్మభూమిలో పూసిన ఓ పువ్వా పాఠం ద్వారా కవి వివరించిన వరకట్న దురాచారాన్ని విశ్లేషించండి?<br>• ఆడపిల్లలకు పెళ్ళిళ్ళు చేయాలంటే, పెళ్ళికుమారులకు దండిగా,కట్నాలు ఇవ్వవలసి వస్తోంది. అడిగిన కట్నము ఇచ్చి పెళ్ళిళ్ళు చేసినా, పెళ్ళి అయిన కొత్తలోనే, ఇంకా కట్నము తెమ్మని అత్తగారు బాధిస్తున్నారు.<br>• అడిగిన కట్నాలు, లాంఛనాలు, సారెలు ఇచ్చినా, కొత్తపెళ్ళికూతుళ్ళ అత్తమామలకు తృప్తి ఉండడం లేదు.<br>• ఈ సాధింపులతో, వేధింపులతో విసిగి వేసారిన కొత్త పెళ్ళికూతుళ్ళు ఆత్మహత్యలకు సిద్ధపడుతున్నారు.<br>• ఆడవారిని అత్తమామలూ, ఆడపడుచులూ, రాక్షసులవలె పీడిస్తున్నారనీ, స్త్రీలంతా ఏకమై ఈ దుర్మార్గాన్ని ఎదిరించా లనీ, కలేకూరి ప్రసాద్,స్త్రీ జాతికి ఉద్బోధించారు. | |
| 12. | క్రింది వాటిలో ఒక ప్రశ్నకు సమాధానం రాయండి. | 1x6=6 |
| | **మార్కుల విభజన:**<br>మార్కుల విభజన విషయ వివరణ — 4 మార్కులు<br>శైలి — 1 మార్కు<br>భాషా నైపుణ్యాలు — 1 మార్కు | |
| | • అక్షర దోషాలు లేని సమాధానానికి పూర్తి మార్కులు ఇవ్వవలెను. | |
| | i. 'గవేషణ' నాటిక సారాంశాన్ని తెలపండి?<br>• భూలోకంలో ఒక మానవుడు '35' వ ఏట మరణించాడు. ఆ మానవుడి ఆత్మను, మృత్యు దూతలు మరో ప్రపంచంలోని న్యాయస్థానానికి,తమ పై అధికారుల ఆజ్ఞ ప్రకారం, తీసుకు వెడుతున్నారు.<br>• అక్కడ ఆ న్యాయమూర్తి కళ్ళు లేని స్త్రీ. మానవుడి ఆత్మలో తమ లోకంలో తప్పు జరిగిందనీ, ఆ మానవుడికి ఇంకా ఐదు సంవత్సరాలు ఆయుర్దాయం ఉందని చెప్పింది.<br>• అప్పటికే మానవుడి శరీరాన్ని అతడి బంధువులు కాల్చివేశారు.<br>• గబ్బిలం, కప్ప శరీరాల్లో దూరానని ఆ బతుకు తనకు నచ్చలేదని చెప్పాడు<br>• తాను కొత్త జీవితం ప్రారంభిస్తానని తన్ను ఓ అమ్మ కడుపులో పారేయమని ఆత్మ కోరింది.<br>• మానవలోకం లోనే శిశువుగా, పూర్తి ఆయుర్దాయంతో పుట్టాడు. | |
| | ii. 'ఆశ ఖరీదు అణా' లో తాత పాత్ర స్వభావం వివరించండి? | |
| | • ఈ నాటికలోని తాత, 33 సంవత్సరాలు సర్కారీ నౌఖరి చేసి, ఇప్పుడు పించనీ తీసుకుంటున్నాడు. ఈయనకు 9 మంది పిల్లలు.<br>• ఈ తాతకు అన్నీ సమస్యలే. ఈయన చేతిలో కాణీ డబ్బు లేదు. తాత పెద్ద కోడలు ప్రసవ వేదన పడుతోంది. | |



ZOLLEGE.in

| | | |
|---|---|---|
| | • ఈ తాత యువకుడికి, మనుషుల్లోని మంచిని లోకంలోని ఆనందాన్ని బొమ్మలుగా వెయ్యమని సలహా చెప్పాడు.<br>• జీవితంలో ఎదురయ్యే కష్టాలను ఎదుర్కోలేక, నిరుద్యోగ జీవితంలో డబ్బులు లేక యువకుడు, కృష్ణవేణి, ఇందిర అన్న చనిపోదామనుకున్నారు.అప్పుడు తాత, వారికి ధైర్యం చెప్పాడు.<br>• తాత అణా కాఫీ ఇప్పించాడు. వారికి జీవితం పై తిరిగి ఆశలు పుట్టించాడు.<br>• ఒక లాటరీ పోతే మరో లాటరీ కోసం ఎదురు చూడాలని తాత దగా పడిన తమ్ముళ్లకు, చెల్లెళ్ళకూ హితం ఉపదేశించాడు. | |
| 13. | కింది వాటిలో ఒక ప్రశ్నకు సమాధానం రాయండి. | 1 x6=6 |
| | **మార్కుల విభజన:**<br>శతక నిర్వచనం రాసినా — 1మార్కు<br>శతక లక్షణాలు రాసినా — 3 మార్కులు<br>నీతిశతకాన్ని, కవి పరిచయాన్ని రాసినా — 2మార్కులు | |
| | i. శతక లక్షణాల్ని తెలిపి ఏదైనా ఒక నీతి శతకాన్ని పరిచయం చేయండి? | |
| | ❖ నిర్వచనం : ఆంధ్ర వాఙ్మయం లో శాఖోపశాఖలుగా వికాసము నొందిన కావ్య ప్రక్రియలో శతకమొకటి. ప్రాకృత, సంస్కృత ప్రక్రియ అనుసరించినదే తెలుగు శతకం. తెలుగులో 12వ శతాబ్దంలో శతక మావిర్భవించింది.<br>లక్షణాలు<br>1) సంఖ్యానియమం<br>2) మకుట నియమం<br>3) వృత్త నియమము .<br>4) ముక్తక నియమం.<br>5)సుమతీ, వేమన మొదలైన ఏ నీతి శతకాన్ని అయినా పరిచయం చేయవచ్చు. | |
| | ii. తెలుగు నవల స్వరూప స్వభావాలు, వర్గీకరణలను గురించి రాయండి? | |
| | **మార్కుల విభజన:**<br>నవల స్వరూప స్వభావాలు రాస్తే — 3మార్కులు<br>వర్గీకరణలను రాస్తే — 3 మార్కులు | |
| | • అక్షర దోషాలు లేని సమాధానమునకు పూర్తి మార్కులు ఇవ్వవలెను.<br>• నవల స్వరూప స్వభావాలు:- నవల అనే పదం ఆంగ్లంలోని Novel అనే పదము నుంచి తెలుగులోకి వచ్చింది. తెలుగులో మొదట ఇది' వచన ప్రబంధం' అనే పేరుతో పిలువబడేది. 1897లో కాశీభట్ల బ్రహ్మయ్య శాస్త్రి మొదటిసారిగా ఈ ప్రక్రియకు నవల అని పేరు పెట్టాడు. నవలలు రచయితలు కల్పించి రాసిన కథలు అంతేకానీ చరిత్ర లాగా ఇవి యదార్థాలు కావు. | |


ZOLLEGE.in

| | | |
|---|---|---|
| | • రచయిత లోకం పోకడను దృష్టిలో పెట్టుకొనే రచన సాగిస్తాడు. ఇందు కల్పనలు ఎక్కువగా ఉంటాయి. వర్గీకరణలు:<br>• నవలలో సాంఘిక నవలలు, చారిత్రక నవలలు , పౌరాణిక నవలలు, హాస్య, వ్యంగ్య, డిటెక్టివ్ నవలలు, మనో విశ్లేషణాత్మక నవలలు మొదలగు భేదాలు ఉన్నాయి.ఆధునిక యుగంలో నవలా సాహిత్యం మిక్కిలి వ్యాప్తి చెందింది. అది విశేష ప్రజాదరణను పొంది శాఖోప శాఖలుగా పయనిస్తోంది. | |
| 14. | కింది వాటిలో ఒక ప్రశ్నకు సమాధానం రాయండి. | 1 x4=4 |
| | **మార్కుల విభజన:**<br>పరిచయం — 1 మార్కు<br>విశిష్టత — 1మార్కు<br>రచన శైలి వివరణకు — 2 మార్కులు | |
| | i. ధూర్జటిని పరిచయం చేసి ఆయన రచనలు గురించి సంక్షిప్తంగా వివరించండి.<br>• 16 వ శతాబ్దము ఉత్తర భాగములో 1480 నుండి 1545 వరకు జీవించి ఉండవచ్చని భావిస్తున్నారు. తల్లి-సింగిమ, తండ్రి నారాయణుడు.<br>• విశిష్టత:- భక్తితత్వం, వర్ణనా చాతుర్యం, పాత్రచిత్రణ, రసపోషణ, వర్ణనా చాతుర్యం<br>• రచనలు : శ్రీకాళహస్తీశ్వర శతకం, శ్రీకాళహస్తి మాహాత్మ్యం, శ్రీ : శ్రీ అంటే సాలెపురుగు కాళ : అంటే పాము హస్తి :- అంటే ఏనుగు ఈ మూడింటి ఐతిహ్యం వల్ల శ్రీ కాళహస్తి అనే పేరు వచ్చింది. | |
| | ii. విశ్వనాథ సత్యనారాయణను పరిచయం చేసి, అతని రచనలను గురించి సంక్షిప్తంగా వివరించండి?<br>• విశ్వనాథ సత్యనారాయణ పార్వతి, శోభనాద్రుల జ్యేష్ఠ పుత్రుడిగా మన్మధనామ సంవత్సర భాద్రపద బహుళ షష్ఠి - మంగళవారం నాడు 10-9-1895 న కష్ణాజిల్లా నందమూరులో జన్మించారు.<br>• విశిష్ఠత :- ఎఫ్.ఎ చదువుతూ, చదువుకు స్వస్తి చెప్పి సహాయ నిరాకరణ ఉద్యమంలో పాల్గొన్నారు. తర్వాత బందరు ఆంధ్రజాతీయ కళాశాలలో అధ్యాపకునిగా చేశారు. బి. ఎ పూర్తి చేసి బందరు హిందూ కళాశాలలో ఉపన్యాసకులయ్యారు.<br>• రచనలు: విశ్వనాథ రచనల్లో ప్రత్యేకంగా చెప్పుకోవాల్సినవి ఆంధ్రపౌరుషము, రామాయణ కల్పవృక్షము, వేయిపడగలు, కిన్నెరసాని పాటలు, పురాణవైర గ్రంథమాల, కాశ్మీర చారిత్రిక నవలలు, విశ్వనాథ మధ్యాక్కఱలు, నన్నయ ప్రసన్నకథాకలితార్థయుక్తి వంటివి. | |
| | iii. కందుకూరి వీరేశలింగం పంతులు గారి గురించి రాయండి? | |



ZOLLEGE.in

| | | |
|---|---|---|
| | <ul><li>వీరేశలింగం పంతులుగారు బహుయోజన శాఖా సంయుతమైన వటవృక్షము వంటివారు. ఆంధ్రదేశము -ను ఆధునిక చరిత్రమునందు వారి స్థానం విశిష్టమైనది. పంతులుగారు పున్నమ్మ, సుబ్బారాయుడు దంపతులకు 1848 ఏప్రిల్ 16న జన్మించారు.1853లో అక్షరాభ్యాసం జరిగింది.సంఘ సంస్కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి. తెలుగు జాతికి నవయుగ వైతాళికుడు.</li><li>వీరేశలింగం స్త్రీ విద్యకై ఉద్యమించి ప్రచారం చేశారు.</li><li>బాలికలు కొరకు పాఠశాలను ప్రారంభించాడు.అంటరాని కులాలకు చెందిన పిల్లలను కూడ చేర్చుకుని మిగతా వాళ్ళతో కలిపి కూర్చో పెట్టేవారు.</li><li>ఈయన బిరుదు రావుబహద్దూర్. ఆంధ్రదేశంలో బ్రహ్మసమాజం స్థాపించాడు.</li><li>రాజశేఖర చరిత్ర అనే నవల, సత్యరాజా పూర్వదేశయాత్రలు ఆయన రచనలలో ప్రముఖమైనవి.</li></ul> | |
| | గమనిక :- కేవలం పైన ఇవ్వబడిన అంశాలను మాత్రమే కాక విద్యార్థి యొక్క నైపుణ్యతను బట్టి మూల్యాంకనం ఉండాలి. | |



ZOLLEGE.in